
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 14 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


## 17 నుండి ఆయుష్మాన్‌భవ కార్యక్రమం నిర్వహించాలి

### కరీంనగర్ కలెక్టర్ గోపి



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లాలో అయుష్మాన్ భవ కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ బి. గోపి తెలిపారు. బుధవారం ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించగా, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని వీక్షించారు. దృశ్య మాధ్యమం ద్వారా రాష్ట్రపతి మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2023 వరకు నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని హెల్త్ వెల్నెస్ సెంటర్స్, ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాలలో హెల్త్ మేళాలను నిర్వహించనున్నట్లు, ఈ హెల్త్ మేళా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛత అభియాన్ చేపట్టి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పైన ప్రజలలో అవగాహన కల్పించనున్నట్లు, దీని ద్వారా ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్య సేవలు పొందే విధంగా పాటుపడాలని వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిదులను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మనసుకు మాండవియా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణ ప్రసాద్, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డిక్లరేషన్ల పేరిట ఇస్తున్న హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో

# అమలు చేస్తున్నారా..?

- ప్రశ్నలకు సమాధానం చెప్పిన తర్వాతే తెలంగాణకు రావాలి
- రాహుల్ గాంధీ అవుట్ డేటెడ్ నాయకుడు
- అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌ను దేశమంతా తిరస్కరించింది
- కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మవద్దు

: కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కల్వకుంట్ల కవిత

- జగిత్యాల నుంచి ప్రారంభమైన బిఆర్ఎస్ జైత్రయాత్ర



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): డిక్లరేషన్ల పేరిట కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలను ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా..? అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, దేశంలోని కీలక అంశాలపై వైఖరి ఏంటో సోనియా, రాహుల్‌లు ప్రకటించాలని, తాము సంధిస్తోన్న ప్రశ్నలకు సమాధానం చెప్పిన అనంతరమే వారు తెలంగాణలో అడుగు పెట్టాలన్నారు. దేశంలోని ముఖ్యమైన అంశాలపై ఏ వైఖరి లేని ఏకైక పార్టీ కాంగ్రెసేనని విమర్శించారు. బుధవారం జగిత్యాలలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాహుల్ గాంధీ అప్‌డేట్స్ లేని అవుట్ డేటెడ్ నాయకుడని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి ఆలోచన లేదని, సిఎం కేసీఆర్ వేగాన్ని రాహుల్ గాంధీ అందుకోలేరన్నారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని రాహుల్ గాంధీ ఆపలేకపోతున్నారు కాబట్టే జాతీయ స్థాయిలో బి ఆర్ ఎస్ పార్టీని ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చి పోడు పట్టాలు ఇస్తామంటున్నారని, వీళ్లు మారరా.? అప్ డేట్ కారా ? మనం మొన్ననే అన్ని పోడు పట్టాలు ఇచ్చేశాం కదా అని ఎద్దేవా చేశారు. దళితులకు మార్కెట్ కమిటీ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తామని దళిత డిక్లరేషన్ లో ఎక్కడైనా పెట్టారా అని నిలదీశారు. డిక్లరేషన్ల పేరిట తెలంగాణలో ఇచ్చిన హామీలను ఇతర రాష్ట్రాల్లో కూడా ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాత రాష్ట్రానికి రావాలని సూచించారు. కాంగ్రెస్ కు ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని, కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయినందుకు దేశవ్యాప్తంగా ఆ పార్టీ తిరస్కరణకు గురయ్యిందని స్పష్టం చేశారు. దేశంలో తిరస్కరించిన పార్టీని మనం నమ్ముదామా అని ప్రశ్నించారు. గతంలో ప్రతీ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నాలుగైదు రాష్ట్రాలకే పరిమితమయ్యిందని చెప్పారు. ప్రజలను పీక్కతినడానికి వచ్చేవాళ్లే కాంగ్రెస్ నేతలని మండిపడ్డారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో కొట్లాడి తెలంగాణను తెచ్చుకొని ఇవాళ ప్రతీ పల్లెకు నీళ్ల, నిధులు, ప్రతీ ఒక్క యువకుడికి నియామకం కల్పించే పరిస్థితికి వచ్చామని తెలిపారు. దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్ గా ఉందన్నారు. ఉద్యోగాల కల్పనలో, తలసరి ఆదాయంలో, మత సామరస్యంలో, పంటలు పండించడంలో, మహిళా అభ్యున్నతిలో, పెట్టుబడులను ఆకర్శించడంలో, రైతులు, దళితులు, మైనారిటీ, ఎస్టీ, బీసీ సంక్షేమంలో రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందని వివంచారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వంటి నాయకుడు ఉన్నారు కాబట్టి ఇవన్నీ సాధ్యమయ్యాయని తెలిపారు. వికలాంగులకు తెలంగాణలో నెలకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తుంటే కర్నాటకలో రూ. 400, గుజరాత్ లో రూ. 1250, రాజస్థాన్ లో రూ. 750, చత్తీస్గఢ్ లో రూ. 500, ఉత్తర ప్రదేశ్ లో రూ. వెయ్యి, మహారాష్ట్రలో రూ. 300, మధ్య ప్రదేశ్ లో రూ. 300, ఒరిస్సాలో రూ. 200 మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో ఇస్తున్న దానికి రాష్ట్రం కూడా దరిదాపుల్లో లేదని అన్నారు. తమకు అధికారం ఇస్తే పెన్షన్ మొత్తాన్ని మరింత పెంచుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, ఇది కన్నతల్లికి అన్నం పెట్టరు కానీ చిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తామన్నట్లుగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని కోరారు. జగిత్యాల పట్టణంలో ప్రతీ ఒక్క కుల సంఘానికి స్థలం ప్రభుత్వం తరపున ఇస్తామని ప్రకటించారు. ప్రతీ ఒక్క సంఘానికి జాగా వస్తుందని తెలిపారు. మహిళా సంఘాలకు కూడా రెండెకరాల స్థలంలో భవనం నిర్మించడానికి చొరవ చూపాలని మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కవిత కోరారు.

## రుణమాఫీపై రైతులకు అవగాహన కల్పించాలి

### కరీంనగర్ కలెక్టర్ గోపి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): రుణమాఫీ గురించి రైతులకు పూర్తి సమాచారం అందించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. గోపి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతుల రుణమాఫీ పై బ్యాంకర్లు, ఏఓలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే శనివారం 76 క్లస్టర్‌లలోని రైతు వేదికల్లో ఆయా మండల ఏఓలు, ఏఈఓలు, బ్యాంకు ప్రతినిధులు సమావేశాలను ఏర్పరచి రుణమాఫిపై రైతులకు అవగాహన కల్పించాలని, వారి కున్న సందేహాలను నివృత్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో 49వేల544 రైతుల ఖాతాలలో 261 కోట్ల రుణమాఫి జమచేసినట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ రైతులను మరింత ప్రోత్సహించి పంటమార్పిడి కొరకు పెద్దరైతులకు వివిధ వేధికల ద్వారా సమావేశాలను ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ పంట విశిష్టతను తెలియజేయాలన్నారు. ఎక్కువ విస్థీర్ణాన్ని పెంచేలా ఆర్టికల్చర్ అధికారులు, లోహియా కంపెని అధికారులను, ఎఓ, ఏఈఓలను ఆదేశించారు. పంటను నాటిన 30 సంవత్సరాల వరకు దిగుబడి లాభం వస్తుందని, అందుకు ఖచ్చితమైన మార్కేటింగ్ ఉంటుందనే విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ దిశగా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో తగిన యూరియా నిల్వాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో



వ్యవసాయాధికారి శ్రీదర్, ఉద్యానవనశాఖ అధికారి శ్రీనివాస్, ఎల్డియం ఆంజనేయులు, ఏఓలు, ఏఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ భవను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆయుష్మాన్ భవతో వేగం కానున్న వైద్యసేవలు: బాలాజీ రావు**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 13 మనం న్యూస్ : ఆయుష్మాన్ భవతో ఇప్పటివరకు ప్రభుత్వం కల్పిస్తున్న సేవలతో పాటు మరిన్ని సేవలు వేగం కానున్నాయని ఎంపిపి పొన్నమనేని బాలాజీరావు అన్నారు. బుధవారం ఆయుష్మాన్ భవ కార్యక్రమం సుల్తానాబాద్ ప్రభుత్వా సుపత్రిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి బాలాజీరావు,పురం ప్రేమ్ చందర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్డుల పంపిణీ కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలో మెరుగైన వైద్యసేవలను పొందవచ్చని సూచించారు. ఆయుష్మాన్ భవను ప్రజలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రమాదేవి తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు బిసి విద్యార్థి సంఘం మద్దతు



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు నిర్వహిస్తోన్న సమ్మెకు బిసి విద్యార్థి సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు, కార్యకర్తలు సమ్మె శిబిరాన్ని బుధవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం రవిగౌడ్ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీలను తక్షణమే రెగ్యులర్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు గౌరు రాకేష్ ముదిరాజ్, కందుకూరి రమేష్, రాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో అన్ని మౌళిక వసతులను దశలవారీగా కల్పిస్తాం

### గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

### పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 13 మనం న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలో నరసయ్యపల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మాణం చేపడుతున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సముచిత స్థానం కల్పిస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల స్థానంలో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో అన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రానున్న రోజులలో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేసి గ్రామ ప్రజలకు పరిపాలన సౌలభ్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో మట్టి రోడ్డు అనేది లేకుండా అన్ని బీటీ రోడ్లతో పాటు సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు గ్రామీణ ప్రాంతాలకు అత్యధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. రానున్న రోజులలో పెద్దపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి సమస్యలు లేకుండా ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతామన్నారు. రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొన్నమనేని బాలాజీరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు,సర్పంచ్ సుంకే లావణ్య వెంకటేష్,గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూ పల్లి సందీప్‌రావు,తిరుపతితో పాటు వార్డు సభ్యులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో కదం తొక్కిన ముదిరాజ్‌లు




మానకొండూర్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన ముదిరాజుల చైతన్య సదస్సుకు నియోజకవర్గంలోని ముదిరాజులు అధిక సంఖ్యలో హాజరై కదం తొక్కారు. ముందుగా వరంగల్ రోడ్డులో ఉన్న నీళ్ల ట్యాంకు నుంచి ముదిరాజులంతా బయలుదేరి పల్లె స్టేజ్ మీద నుంచి తూర్పు దర్వాజ సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు కీసరి సదానంద్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి ముదిరాజ్, మాల కనుకయ్య ముదిరాజ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజులకు బిఆర్ఎస్ ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకుండా అవమానించిందన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ లో కలపాలని ముదిరాజులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు.ముదిరాజులు చైతన్యమై హక్కులను సాధించుకోవాలన్నారు.రానున్న ఎన్నికల్లో ముదిరాజ్ లకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ పార్టీకు మద్దతు ఇవ్వాలన్నారు. సదస్సులో ఎరవేని రామాంజనేయులు,కునాచుల మహేందర్, నెల్లి శంకర్ ముదిరాజ్, కీసర సంపత్ ముదిరాజ్, మామిడి తిరుపతి ముదిరాజ్, చొప్పరి రాంచంద్రం, కూన శంకర్ ముదిరాజ్, బైక రాజమౌళి,బొజ్జ తిరుపతి, మామిడి సతీష్,రాగుల మొండయ్య,గట్టు శ్రీధర్,పల్లె రాజశేఖర్ ,పిట్టల మధు,బోయిని వెంకటేష్,గూడెల్లి ఆంజనేయులు,అక్కర పోచయ్య,నెల్లి మురళి,పప్పు సమ్మయ్య,గొల్ల శ్రీనివాస్,కుడుముల నాగరాజు,గొడుగు నర్సయ్య,నెల్లి శ్రీనివాస్ తో పాటు నియోజకవర్గంలోని ముదిరాజ్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంకుతోనే పేద రైతులకు లాభం 400 కోట్లతో ప్రారంభమైన

### - సహకార బ్యాంక్ 2023 వరకు 6000 కోట్ల లక్షయాన్ని చేరుకున్నది

### - జాతీయ సహకార సంఘం అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు

ముత్తారం,సెప్టెంబర్ 13 మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలో కేడీసీసీ బ్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ కేడిసిసి బ్యాంకుతోనే పేద రైతులకు లాభం చేకూరుతుందన్నారు. 400 కోట్లతో ప్రారంభమైన సహకార బ్యాంక్ 6000 కోట్ల లక్షయాన్ని చేరుకుందన్నారు. రాబోయే మూడు నెలల్లో తెలంగాణ ప్రభుత్వం వస్తుందని వచ్చిన తర్వాత పోడు భూములకు కూడా రుణాలు ఇప్పించి పేద రైతుల పక్షాన నిలబడతామన్నారు. అదేవిధంగా 15 కేడీసీసీ బ్యాంకుల మంజూరు కోరగా జాప్యం కాగా రైతు సంక్షేమం కోసం పోరాటం చేస్తున్నామన్నారు.నాలుగు నెలల్లో ముత్తారంలో సహకార బ్యాంకు భవనం కట్టించి మీ ముందు నిలబడతామన్నారు. ఇంతకుముందు నాబార్డ్ ఆధ్వర్యంలో కేడీసీసీ బ్యాంకులు ఉండేవి అన్నారు. ఇప్పుడు ఆర్బిఐ కంట్రోల్ కావడంతో ఇబ్బందులు ఏర్పడ్డ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు .పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు రుణాలు కావాలంటే మంథని వరకు వెళ్లి బ్యాంకుల చుట్టూ తిరిగి రుణం తీసుకునే వరకు వచ్చిన డబ్బుల నుంచి సగం డబ్బులు ఓడిసేవి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతుల కష్టాలను చూసి మండల కేంద్రాలలో కేడీసీసీ బ్యాంకులను ఏర్పాటు చేసి రైతుల కష్టాలను తీర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక దళితులకు 10 లక్షల రూపాయల దళిత బంధును ఎలాంటి జమ నాతూ లేకుండా ఇచ్చామన్నారు. బీసీలకు బీసీ బంధు రైతులకు రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. అనంతరం రుణాలు మాఫీ అయిన రైతులకు రుణ మాఫీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ జిల్లా ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్,ముత్తారం కేడిసిసి బ్యాంక్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,పాలకవర్గ సభ్యులు పుచ్చడి మోహన్‌రెడ్డి,కేడీసీసీ బ్యాంకు కార్యనిర్వాహణ అధికారి సత్యనారాయణరావు,ఎంపిపి జక్కుల ముత్తయ్య,జెడ్పిటిసి చిలుకల స్వర్ణలత అశోక్, ముత్తారం ఎంపిటిసి రవీందర్‌రావు,ఓడేడు ఎంపిటిసి కిషన్‌రెడ్డి,రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి,కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి,మంథని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొత్త శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,నాబార్డ్ డిడిఎం జయప్రకాష్ రైతులు పాల్గొన్నారు.





# డిఫెన్స్ ఉద్యోగాలకు నిలయం తేజస్ అకాడమీ



కొత్తపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): 2011 లో చెట్టుకింది సతీష్‌రావు సారథ్యంలో ప్రారంభించిన తేజస్ డిఫెన్స్ అకాడమీ అనతి కాలంలోనే ఎంతో ప్రఖ్యాతిగాంచి డిఫెన్స్ రంగంలో ఉద్యోగాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. గడిచిన 12 సంవత్సరాలకాలంలో ఆర్మీలో 941 ఉద్యోగాలు, నేవీలో 365, ఎయిర్ ఫోర్స్‌లో 136 , కోస్ట్ గార్డ్‌లో 44 , ఎస్ఎస్సిజిడిలో 154 ఇలా మొత్తం 1,640 ఉద్యోగాలు సాధించారు ఈ అకాడమీలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు. విద్యార్థులను మెరికల్లాగా తీర్చిదిద్ది డిఫెన్స్ రంగంలో ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దింది ఈ సంస్థ. 2019-20లో తేజస్ జూనియర్ కాలేజీని స్థాపించి అత్యుత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ తో పాటు కాంపిటీటివ్ సిలబస్ నేర్పిస్తూ పదవ తరగతి స్థాయిలో గల ఉద్యోగాల కొరకు విద్యార్థులను ప్రోత్సహించి అవగాహన కల్పించి నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నా తేజస్ అకాడమీ నిర్వాహకులు. ఇంటర్ కాలేజ్ స్థాపించినప్పటి నుండి అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో ఎన్నో ర్యాంకులను సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో 466, 465 ,464, 443 లాంటి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు అకాడమీ కీర్తికిరీటాలను ఇనుమడింపజేశారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సర ఫలితాలలో 982 వంటి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం ఈ అకాడమీలో కొనసాగుతోన్న శిక్షణను తెలియపరుస్తోంది. విద్యార్థులను ఐఐటి, నీట్ వంటి జాతీయ పరీక్షలకు






సన్నద్ధం చేసేందుకు 2023-24 విద్యా సంవత్సరంలో ప్రత్యేక అకాడమీ స్థాపించారు. ఈ సందర్భంగా తేజస్ ఢిపెన్స్, ఇంటర్ కళాశాలల చైర్మన్ సిహెచ్.సతీష్‌రావు మాట్లాడుతూ విశాలమైన ఆరు ఎకరాల స్థలంలో సొంతభవనాలతో ,ఆటస్థలంతో విద్యార్థులను శారీరకంగా ,మానసికంగా బలోపేతం చేసి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే పోటీ పరీక్షలలో ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విధంగా కొరకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిలో ఉన్న పూర్తిస్థాయి సామర్థ్యాన్ని వెలికి తీసే విధంగా తరగతులు కొనసాగుతోన్నట్లు తెలిపారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో మాట తప్పిన కెసిఆర్ సర్కార్

### సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన

### డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని హామీనిచ్చిన సిఎం కెసిఆర్ మాట తప్పారని బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహిస్తోన్న ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతోన్న దీక్ష శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని మాయమాటలు చెప్పి కాంట్రాక్టు ఉద్యోగులందరు నిట్ట నిలువునా మోసం చేసి నేడు రోడ్డున పడే విధంగా వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లో అక్కడి ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి మినిమం 23వేల500 నుంచి 50వేల రూపాయల వరకు వేతనం ఇస్తుంటే కెసిఆర్ సర్కార్ మాత్రం 11వేల500 నుండి 23వేల500 వరకు మాత్రమే ఇస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతుందని విమర్శించారు. కెసిఆర్ సర్కార్ లోని మంత్రివర్గం నోట్లో నాలుక లేని వాళ్లు, స్వతంత్రంగా నిర్ణయాలు




తీసుకోలేని దద్దమ్మలవలే ఉంటూ దీక్ష శిబిరాల ముందు నుండి ఏసి కార్లలో తిరుగుతూ కనీసం పరామర్శించే ధైర్యం, దమ్ము లేని వాళ్లున్నారని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కెసిఆర్ సర్కార్ విద్య శాఖ లోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో తెలంగాణ బిజెపి వారికి అండగా నిలిచి సమస్యలు పరిష్కరించే విధంగా పోరాడుతుందని మహేందర్ రెడ్డి హెచ్చరించారు.



## సన్నాహక సమావేశానికి తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

చిగురుమామిడి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశానికి చిగురుమామిడి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు వందల వాహనాల్లో రెండు వేల మంది సభకు బయలుదేరగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జక్కుల రవీందర్, మాజీ ఎంపిపి అందె సుజాత, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చెప్యాల శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, విద్యార్థి, యువజన, సోషల్ మీడియా అధ్యక్షులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు సంతృప్తికర సేవలందించాలి

### అడిషనల్ డిసిపి (పరిపాలన) సి. రాజు




కరీంనగర్ క్రైం,సెప్టెంబర్13( మనం న్యూస్): పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా రిసెప్షన్ అధికారులు సేవలందించాలని కరీంనగర్ అడిషనల్ డిసిపి (పరిపాలన) సి.రాజు అన్నారు. ఫిర్యాదుదారులకు కనీస మర్యాదనిచ్చి వారికి కేటాయించిన సీట్లలో కూర్చోబెట్టి సమస్యలను ఓపికగా ఆలకించి, సత్వరం పరిష్కారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధి పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్ కేంద్రాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి (పరిపాలన) సి. రాజు మాట్లాడుతూ రిసెప్షన్ కేంద్రాల్లో పనిచేస్తున్న అధికారులు అన్నివర్గాలకు చెందిన ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ వేగవంతంగా వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు వచ్చే ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత సి సి టి ఎన్ ఎస్ పోలీస్ శాఖ అప్లికేషన్ నందు అప్లోడ్ చేయాలని, సమస్య యొక్క పరిష్కార అనంతరం కేటాయించబడిన సమయంలో క్లోజ్ చేయాలనీ సూచించారు. టెక్నాలజీ వినియోగాన్ని పెంపొందించుకునేందుకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు. సమర్థవంతమైన సేవల ద్వారానే గుర్తింపు లభిస్తుందని, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించేందుకు క్రమశిక్షణతో మెదలాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ డిసిపి (పరిపాలన) సి. రాజు, ఏసిపి కాశయ్య తో పాటు పలువురు సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ ఎస్సీ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పులతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు సుమారు 150 కుటుంబాలకు చెందిన మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి



మంచిర్యాల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని మంచిర్యాల డిఇఓ యాదయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎసిసిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైటెక్ సిటీ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఐ.తిరుపతి, ట్రెజరర్ చెట్ల రామయ్య పి.జెడ్.సి. సిహెచ్ హనుమంతరావు, పూరెల్ల పోచమల్లు, కె.విశ్వేశ్వరరావు, విశ్వనాథ్, గుండా శ్రీధర్, యాదగిరి, బొలిశెట్టి రాజలింగు, పల్లపు తిరుపతి, జోగుల సదానందం, ఎంఇఓ పోచన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

### టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి రమ్యారావు

కరీంనగర్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్)ః తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభ ను జయప్రదం చేయాలని టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి రమ్యారావు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సభకు పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్‌గాంధీ తో పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటులో అత్యంత కీలక పాత్ర పోషించిన సోనియాగాంధీ హైదరాబాద్ వేదికగా నిర్వహించే బహిరంగ సభలో తెలంగాణ ప్రజలకు సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సోనియా చేసిన త్యాగాలేమిలో ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే డిక్లరేషన్లను సోనియా ఈ సభలో ప్రకటించనున్నట్లు రమ్యారావు వివరించారు. బహిరంగ సభకు కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. విజయభేరి సభకు భారీ జనసమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. తన వంతుగా 2500 మందిని సభకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని విమర్శించారు. ఎన్నికల వేళ రాజకీయాల కోసం ఈ ఏడాది అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహి



స్తామని ప్రకటించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఫలాలను ఒకే కుటుంబానికి చెందిన నలుగురైదుగురు మాత్రమే అనభవిస్తున్నారని ఆమె మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను నిలబెట్టుకోలేక పోయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒకే గూటివని, కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయం సాధించి ఆ పార్టీలకు గుణపాఠం చెబుతుందన్నారు.

## ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (మనం న్యూస్)ః జమ్మికుంట పట్టణంలో బుధవారం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనుక్షణం బీసీల కోసం పోరాడే నేత ఆర్ కృష్ణయ్య అని కొనియాడారు. 5 దశాబ్దాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న నేత విద్యార్థులకు స్కాలర్షిప్ రీయంబర్స్మెంట్ సంక్షేమ హాస్టళ్లకు ఆద్యుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గుణ సాగర్, సతీష్, రమేష్, పరమేష్, రాము, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్‌కు కర్రోల్ల నర్సయ్య పేరు పెట్టాలి

### అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిరిసిల్లలో రాస్తారోకో

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్)ః కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీలో భాగంగా కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో నిర్మించిన రిజర్వాయర్‌కు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మల్కపేట గ్రామానికి చెందిన కర్రోల్ల నర్సయ్య రిజర్వాయర్‌గా నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ కర్రోల్ల నర్సయ్య తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులుగా 1957 నుండి 1962 వరకు కొనసాగారని ఆయన ఈ ప్రాంత ప్రజల హక్కుల కోసం రైతుల, శ్రామిక వ్యతిరేక విధానాలపైన వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు , భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలో ఉండి పోరాడారన్నారు. ఆయన పేరు ఎప్పటికీ గుర్తుండి పోయే విధంగా మల్కపేట రిజర్వాయర్ కు కర్రోళ్ల నర్సయ్య రిజర్వాయర్ గా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు, దళిత, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు రాగుల రాములు, అంకం భాను, గుంటి వేణు, మూషం రమేష్ , ఎర్రవెల్లి నాగరాజు, కోడం రమణ, జవ్వాజి విమల, సూరం పద్మ, అన్నల్దాస్ గణేష్, పంతం రవి, లింగంపల్లి మధుకర్ నాయకులు పాల్గొన్నారు.



## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

చొప్పదండి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్)ః స్థానిక ఉపతపాల కార్యాలయం లో బుధవారం డాక్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ తపాల అధికారి శివాజీ, ఎంపిపి చిలుక రవీందర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంత ప్రజలకు తపాలాశాఖ సేవలను చేరవేయాలనే ఉద్ధేశ్యంతో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాల శాఖ అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. పెన్షన్లు ఉపాధి హామీ పథకం సంబంధించిన డబ్బుల పంపిణీ, జీవిత బీమా, చిన్న మొత్తాల పొదుపు వంటి సౌకర్యాలు గ్రామీణ



ప్రజలకు వరంలా మారాయని అన్నారు. శివాజీ మాట్లాడుతూ తపాలాశాఖ 399 రూపాయలతో అతి తక్కువ ప్రీమియంతో 10 లక్షల ప్రమాద బీమా అదిస్తోందని తెలిపారు. కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ పోస్టల్ శాఖలో వివిధ రకాలైన పథకాలను వివరిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలు లబ్ధి పొందే విధానం, పథకాల ద్వారా ఏవిధంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూమిరెడ్డి, ఐపిపిబి మేనేజర్ రేవతి, మున్సిపల్ కౌన్సిలర్‌లు కొత్తూరు మహేష్, మాడూరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు తాటికొండ శ్రీనివాస్, తపాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కెసిఆర్ కొనసాగిస్తున్నారు

## ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, నవంబర్ 13 (మనం న్యూస్): అంబేద్కర్ ఆశయాలను ముఖ్యమంత్రి కెసిఆర్ కొనసాగిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.బుధవారం అంతర్గాం సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ భావజాలానికి అనుగుణంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. దళితుల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో 125 అడుగుల బాబా సాహెబ్ అంబేడ్కర్ మహా విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించడం యావత్ దేశానికే గర్వకారణమన్నారు. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యిందన్నారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా, రాష్ట్ర నూతన సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంగా నామకరణం చేసి, ఆయనను సమున్నతంగా గౌరవించుకున్నామన్నారు. దళితుల అభ్యున్నతికి అనేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దళితుల జీవితాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా వారి కోసం ప్రత్యేకంగా తెచ్చిన తెలంగాణ దళితబంధు దేశ చరిత్రలోనే విప్లవాత్మక పథకంగా మారిందన్నారు. గొప్ప పాలనను చేపడుతున్న నాయకునికే ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని, అప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా విరాజిల్లుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో అంతర్గాం మండల ఎంపీపీ దుర్గం విజయ జడ్పీటీసి అముల నారాయణ వైస్ ఎంపిపి మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషాసర్పంచ్ లు వెంకటమ్మ నూకరాజు ధర్మాజీ కృష్ణ దేవమ్మ రాములు, తుంగపిండి సతీష్, బాదరవేని స్వామి, దళిత సంఘాల నాయకులు బాబన్న బోంకూరి మధు మైస రాజేష్ ఇండిబిల్లి రవీందర్ కాంపెల్లి సతీశ్, బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, తిరుపతి నాయక్, బొడ్డుపల్లి శ్రీనివాస్, గీట్ల శంకర్ రెడ్డి, ఎలుక కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత పక్షోత్సవాల వ్యాసరచన పోటీలు





చిగురుమామిడి, సెప్టెంబర్13 (మనంన్యూస్): మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొమ్మన పెల్లిలోజరిగిన స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ కార్యక్రమాలు, సమయ పరిపాలనల గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి కొండబత్తిని సమన్విత, ద్వితీయ బహుమతి మామిడి జస్మిత, తృతీయ బహుమతి చట్ల జస్వతలను విజేతలుగా ఎంపిక చేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పాఠశాల ఉపాధ్యాయులు భారతి, గోవర్ధన్, ప్రతిమలు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానిగంటి రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులు తమ నిత్యజీవితంలో పరిసరాలలో కూడా శుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత కూడా చూసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా క్రమశిక్షణతో ఉంటారని ఇతరులకు ఆదర్శంగా మెలుగుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పెన్నులు బహుకరించారు. విజేతలకు డ్రాయింగ్ స్కెచ్ పాకెట్‌లు, లాంగ్ నోట్ బుక్కులను అందించారు.

# స్వరాష్ట్రంలో కష్టాలు తప్పడం లేదు

## తెలంగాణలో నిరంకుశ పాలన

## సీనియర్ కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డి



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): సమైక్య రాష్ట్రంలో అనుభవించిన బాధలు, కష్టాలు స్వరాష్ట్రంలో కూడా తప్పడం లేదని సీనియర్ కాంగ్రెస్ నేత కెకె.మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ తెలంగాణలో నిరంకుశ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో అంగన్వాడీ టీచర్లు నిర్వహిస్తోన్న సమ్మె శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల కష్టాలు తీరడం లేదన్నారు. సిరిసిల్లలో ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతోనే మంత్రి కెటిఆర్ పోలీసుల పహారా మధ్య పర్యటనలు సాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన నాయకులు ప్రజల వద్దకు రావాలని, ప్రజల మధ్య తిరగడానికి పోలీసుల భద్రత ఎందుకని ఎద్దేవా చేశారు. సారా సీసాలు, ప్రభుత్వ భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో కొనసాగుతోందని కెకె విమర్శించారు. ఊరూరా బెల్ట్ షాపులు, వైన్ షాపులు తెరుస్తూ యువత ఆరోగ్యాన్ని నాశనం చేస్తూ వాళ్ళ గళ్ళపెట్టేను నింపుకుంటున్నారన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్నది చాలక దేశాన్ని దోచుకోవడానికి టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ గా మార్చారని విమర్శించారు. సిరిసిల్లలో మాఫియా రాజ్యమేలుతోందని, ఇసుక, భూ మాఫియా, ఇప్పుడు చేనేత మాఫియా కొనసాగుతోందన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు పెంచిన సీఎం కేసీఆర్, రాష్ట్రంలోని ఉద్యోగులకు మాత్రం మొండిచేయు చూపారని వ్యాఖ్యానించారు. తెగించి కొట్లాడమే తెలంగాన నైజమని, ఈ నేపథ్యంలో అధికార బిఆర్ఎస్‌ను గద్దె దించడానికి మరో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లుల కడుపుకోత చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, సమస్యలన్నీ పరిష్కరించే వరకు అండగా ఉంటానని హామీనిచ్చారు.

# బిసి సంక్షేమ సంఘం మండల మహిళా కమిటీ నియామకం



చిగురుమామిడి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): బిసి సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల మహిళా విభాగం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. మండల మహిళా అధ్యక్షురాలిగా ముదిమాణిక్యం ఉపసర్పంచ్ ముంజ శిరీష, ప్రధాన కార్యదర్శిగా కూన శిరీషలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బిసిల హక్కుల సాధన కోసం, అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యెన్నం ప్రకాష్, మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ తోట సతీష్, విష్ణుమాచారీ, ఆకుల మొగిలి, కత్తి స్వామి పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామిక చర్య

## టీడీపీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి పులి రాంబాబు గౌడ్



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 13, (మనం న్యూస్) నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, రిమాండ్ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండల కేంద్రంలో బుధవారం స్థానిక గాంధీ విగ్రహం ముందు తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి పులి రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు వెంటనే బేషరతుగా విడుదల చేయాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల అధ్యక్షులు నంబర్ వెంకట్, మెంగని హన్మండ్లు,లింగపెల్లి స్వామి, గడ్డం లక్ష్మీరాజం, లింగంపెల్లి రవి, మర్రి రాజేశం, లక్కర్స్ రాములు, లింగంపెల్లి రాములు,మర్రి శంకరయ్యా, ఎం రవి పాల్గొన్నారు.

# ఉచితంగా పండ్ల మొక్కలు పంపిణీ



జమ్మికుంట, సెప్టెంబర్13( మనం న్యూస్)బాలవికాస స్వచ్ఛం ద సేవా సంస్థ ఆధ్వర్యంలో జమ్మి కుంట పట్టణంతో పాటు మండ లంలోని పలు గ్రామాల్లోని పలు గ్రామాల్లోని బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. సభ్యులకు కొబ్బరి మామి డి నిమ్మ బత్తాయి పండ్ల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మి కుంట సెంటర్ మేనేజర్ పబ్ సులోచన కోఆర్డినేటర్లు సంధ్య సరోజన సుమలత పాల్గొన్నారు.

# పేపర్ ప్లేట్స్,శివ ఏజెన్సీని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట ,సెప్టెంబర్13( మనం న్యూస్)జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ సమీపంలో కత్తి సురేష్ కు చెందిన శివ ఏజెన్సీ పేపర్ ప్లేట్స్ దుకాణాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్వల దీప్తి కిషన్ రెడ్డి,రావికంటి రాజ్ కుమార్,కుతాడి రాజయ్య, పొనగంటి రాము, పొనగంటి సారంగం, గాజుల భాస్కర్, ఎక్కటి సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటు ద్వారానే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యం

లక్షెట్టిపేట్, సెప్టెంబర్13(మనం న్యూస్): ఓటు ద్వారానే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యమని మంచిర్యాల ఆర్డీఓ రాములు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులకు 'సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్' (స్వీప్) ప్రోగ్రామ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాములు మాట్లాడుతూమహిళలు, యువత, విద్యావంతులు అధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటింగ్ శాతం పెంచడంలో యువత అన్ని స్థాయిల వారికి ఓటు ప్రాముఖ్యతను గురించి వివరించి, ఓటింగ్ శాతం పెంచాలని కోరారు. వచ్చే అక్టోబర్ ఒకటో తేదీ నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు .అంతకుముందు తహసీల్దార్ రాఘవేంద్ర రావు మాట్లాడుతూదేశంలో 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కును కల్పించారని తెలిపారు. ఆర్టికల్ 324 ద్వారా ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఓటర్ నమోదు, ఓటు అవశ్యకత ప్రక్రియ గురించి వివరిస్తుందని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి విద్యార్థి ఓటర్ గా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.అంతేకాకుండా విద్యార్థులు ఇతరులకు ఓటు విలువ తెలియజేయాలనీ, బీ ఎల్ ఓ ల సేవలు వినియోగించుకోవాలని కోరారు. కళాశాలలో బీ ఎల్ ఓ లు విద్యార్థుల ఓటర్ నమోదు ప్రక్రియను



చేపడుతున్నట్లు వివరించారు. ఆన్లైన్ లో కూడ నూతన ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులు కూడా అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి, ఆర్ ఐ సంజీవ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద ఆపరేషన్ కి ఆర్థిక సహాయం



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 13(మనం న్యూస్): పట్టణ అంగడి బజార్ కి చెందిన నిరుపేద వైశ్యుడైన చిటుమల్ల కుమారస్వామికి రూ. 5 వేల సహాయాన్ని బుధవారం స్థానిక హిందూ ఉత్సవ సమితి, శివాజీ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మైలారపు శ్రీనివాస్ అందజేశారు. భుజం నొప్పి గాయంతో బాధపడుతున్న అతని ఆపరేషన్ కి తన వంతుగా ఈ సహాయం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపదలో ఉండే నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మానవసేవయే మాధవ సేవయని అన్నారు.

## ఈ నెల 15న మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి తరలిరావాలి

### బీఆరెస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) ఈ నెల 15న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి తరలిరావాలని బీఆరెస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు పిలుపునిచ్చారు. బుధవారం సంగీత నిలయంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్నారని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టి శ్రేణులు, విద్యార్థులు పట్టణ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్ల పరమర్శ



ముత్తారం,సెప్టెంబర్ 13 మనం న్యూస్ ః ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను కాటారం పిఎసిఎస్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి పరామర్శించారు. ఓడేడు గ్రామానికి చెందిన కలికోట లక్ష్మీ,కొత్తపల్లి రజిత మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు.మృతుల చిత్రపటానికి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కార్యదర్శులకు క్రమబద్ధీకరణ పత్రాలు అందజేత

వీణవంక-సెప్టెంబర్ 13(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ -4 ఉద్యోగులుగా పరిగణిస్తూ క్రమబద్ధీకరణ చేపట్టింది. ఇందులో భాగంగా హుజురాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం మండలంలోని జూనియర్ గ్రామపంచాయతి కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక -తిరుపతిరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పంట ఉత్పత్తుల పెంపుపై హర్షం



వీణవంక-సెప్టెంబర్ 13 (మనం న్యూస్): కేంద్ర వ్యవసాయశా ఖ 2023 -24 సీజన్‌కు సంబంధించి పంట ఉత్పత్తుల మద్దతు ధరలను ప్రకటించడంపై మండలంలోని కిష్టంపేట గ్రామ యువరైతు తీగల సంపత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరలు పెంచడం వల్ల రైతులకు ఇంతో ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు. పత్తికి ఏ- గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు 7,020,బి-గ్రేడ్‌కు 6620,వరి ఏ-గ్రేడ్‌కు క్వింటాల్‌కు 2203,సాధారణ రకానికి 2183,జొన్నలకు 3180,సజ్జలకు 2500, మక్కలకు 2090,కందులు 7000,పెస్లర్లు 8558,మినుములు 6950,వేరుశనగకు 6377, సోయాబీన్‌కు 4600,నువ్వులు8635,పొద్దుతిరుగుడు 6760, రాగులు3846 రూపాయలు నిర్ణయించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. అలాగే పసుపు పంటకు కూడా కనీస మద్దతు పెంచాలని కోరారు.

## గత తొమ్మిది సంవత్సరాలలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి

### బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష



సుల్తానాబాద్,సెప్టెంబర్ 13 మనం న్యూస్ ః బిఎస్పి పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష నిర్వహిస్తున్న మన ఊరు- మన ఉష కార్యక్రమంలో భాగంగా 38వ రోజు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష హాజరై గడపగడపకు ఏనుగు గుర్తును పరియయం చేస్తూ,బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాల దోపిడిని ఎండగాడుతూ,ప్రజల సమస్యఅలు అడిగి తెలుసుకుంటూ బిఎస్పి ప్రభుత్వంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుంచి దోచుకున్న సొమ్ముతో ప్రజల్ని మభ్య పెట్టడానికి గ్రామాల్లోకి వస్తున్నారని,స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పెద్దపల్లి ప్రజలకు గత తొమ్మిది సంవత్సరాలలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలే ఇంకా ఈ బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు చెప్పే మాయా మాటలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గత 38 రోజుల నుండి 75 గ్రామాలలో ప్రతి ఇంటింటిని సందర్శించామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్,అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్,నియోజకవర్గ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ,సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్,బిఎస్పి నాయకులు,సింగసాని అనిల్,రోహిత్,మనోహర్, ఎలుగం రామస్వామి, ఏలుగం రాకేష్,ఎలేగేటి సదానందం, అల్లేపు శృతి,బిపిఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్,బీవిఫ్ టీం,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



మనం నిజామాబాద్ కామారెడ్డి

### అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెకు

# కాంగ్రెస్ నాయకుల మద్దతు



ఆర్మూర్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తోన్న అంగన్‌వాడీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, విట్టం జీవన్, మీర్ మాజీద్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం శిబిరాన్ని సందర్శించి, అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కోలా వెంకటేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26వేల కనీస వేతనమందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అంగన్ వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, పదవి విరమణ వయస్సు లేదని, పెన్షన్ వచ్చే విధానం కూడ లేదన్నారు. కనీస వేతనాలు అందించకుండా అంగన్వాడీలపై విపరీతమైన పని భారం మోపుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందుతున్న అన్ని సదుపాయాలు హెల్త్ కార్డులు, పదవి విరమణ వయస్సు, విరమణ తర్వాత పెన్షన్, ఉద్యోగ భద్రత, ప్రమోషన్లు, సమాన పనికి సమాన వేతనం వంటివి అంగన్‌వాడీలకు తక్షణమే వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పార్టీ తరపున స్పష్టమైన హామీ ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బట్టు శంకర్, మందుల పోశెట్టి, హబీబ్, బాలకిషన్, ఉస్మాన్, మెహబూబ్, శ్రీకాంత్, పెద్ద పోశెట్టి, అబ్దుల్ వాసి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగింపు

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 13(మనం న్యూస్): జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ డిగ్రీ పీజీ ,ఇంజనీరింగ్ మరియు జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా కళాశాలల్లో ఈ క్రింది కార్యక్రమాలు చేపట్టారు 1. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు లను ఓటు నమోదు చేయించారు. 2. ప్రతీ కళాశాలల్లో ఈ ఎల్ సి (ఎలక్ట్రోల్ లెటర్సి క్లబ్ నిర్వహించి ఓటు నమోదు చేసుకొనే ప్రక్రియ, ఓటు వినియోగించుకోవటం వలన లాభాలు, ఓటు వేయకుండా ఉంటే నష్టాలు చర్చించి అందరికీ తెలియజేయాలని కోరారు. 3. కళాశాలల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఓటు నమోదు చేసుకొమ్మని, స్వేచ్ఛగా ఎటువంటి ప్రలోభాలకు లోనూ కదలకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సదుపాయాలను తెలియజేస్తూ లేఖలు రాశారు.

# యువత మేలుకో

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 13 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ , పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్ ల తో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సమావేశము ఏర్పాటు చేసి అన్ని కళాశాలల్లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు తమ ఓటు హక్కు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్ని కళాశాలల యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులు ను ఆదేశించారు. ఆయా కళాశాలల్లో18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను వారి ఫోన్ లోని ఓటర్ హెల్ప్ లైన్'యాప్ ద్వారా గానీ లేదా జ్టిఇః//ఠ్ఖ్టౌటట్ఛ్ఛిజీ.జౌఠి.జీ్ఛ.ఉఇఐ.జౌఠి.జీ్ఛ లోని ఠ్ఖ్టౌట సర్వీసెస్ పోర్టల్ ద్వారా గానీ లేదా వారి పోలింగ్ కేంద్రాలు లో బి ఎల్ ఓ వద్ద ఫామ్-6 అందజేయడం ద్వారా గానీ నమోదు చేసుకొనేలా చర్యలు చేపట్టి 2 వ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఈ నెల 19 వ తేదీ (19-09-2023 ) లోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్, నిజామాబాద్ ఆదేశించారు.

# వైద్య కళాశాల ప్రారంభోత్సవం, జాతీయ సమైక్యత దినోత్సవాలను విజయవంతం చేయాలి



### కరీంనగర్ కలెక్టర్ బి. గోపి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించనున్న వైద్య కళాశాల, 17 న నిర్వహించనున్న తెలంగా జాతీయ సమైక్యత దినోత్సవాలను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం, తెలంగాణ సమైక్యత దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15న మెడికల్ కళాశాలప్రారంభం సందర్భంగా 15 న ఉదయం రేకుర్తి బ్రిడ్జి నుండి మెడికల్ కళాశాల వరకు విద్యార్థులు, ఆశా, ఏఎన్ఎమ్, స్వశక్తి సంఘ సభ్యులతో భారీ ర్యాలీ, అనంతరం జరగనున్న ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు సమన్వయం చేసుకోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కళాశాలలో స్థలం ఎక్కువగా లేనందున ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి బిస్కెట్స్, మంచినీటిని అందించాలని, ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం అందరికి ఆహ్వానాన్ని అందించడంతో పాటు సీటింగ్ ఏర్పాట్లను చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఈ నెల 17 న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ నున్న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంలో పిల్లలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చూడడంతో పాటు వివిధ శాఖల వారిగా నిర్వహించే కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్ లతో పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కార్యక్రమానికి తీసుకురావడానికి బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. సిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ 15వ తేదిన కళాశాల వద్ద ఏర్పాట్లను ముందుగానే చూసుకోవాలని, మెడికల్ కళాశాల నుండి కరీంనగర్ వరకు మార్గంలో కళాశాల ప్రారంభం దృష్ట్యా వాహనాల రాకపోకలను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. అదే రోజు టెట్ పరీక్ష ఉన్నందున ఆ మార్గం గుండ పరీక్షను రాయడానికి వచ్చే అభ్యర్థులు గమనించి వచ్చే వారు ముందగానే కేంద్రానికి చేరుకునేలా బయలుదేరాలని సూచించారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని,15వ తేదిన జగిత్యాల నుండి వచ్చే వాహనాలను వెలిచాల క్రాస్ రోడ్డు బైపాస్ నుండి చింతకుంట మీదుగా కరీంనగర్ వెళ్లాలని, కరీంనగర్ నుండి వెళ్ళే వాహనాలు రేకుర్తి నుండి చింతకుంట ద్వారా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, సి పి ఓ కొమురయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భవ

## కార్యక్రమాన్ని వీక్షించిన ఎంపిపి




తిమ్మాపూర్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): తిమ్మాపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రాష్ట్రపతి ప్రారంభించిన ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యాధికారి ప్రణవ్ ఆధ్వర్యంలో ఎంపిపి వనితా దేవేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దుంద్ర నీలమ్మ రాజయ్య వీక్షించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ పోర్టల్ ను లైవ్ ద్వారా వీక్షించడం జరిగిందని మండల వైద్యాధికారి తెలిపారు. ఈ నెల 17న ఆయుష్మాన్ భవకు సంబంధించిన గైడ్ లైన్స్ ప్రజలకు తెలపడం జరుగుతుందని, ఇది వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ లాంటిదే ఇప్పుడు ఆయుష్మాన్ భవ పథకమని వివరించారు.